## హోంగార్డుల సేవలు అమూల్యం

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- 63వ హోంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో విశిష్ట సేవలకు సీపీ శుభాకాంక్షలు, ఉత్తమ సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ

9లో..





## వరాల జల్లుతో దూసుకెళ్తున్న అభ్యర్థి ఉమా మహేశ్వరి

తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉమా

8లో..

DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, డిసెంబర్ 07, 2025



# పురోహితుల పంచాయితీ!

- మల్లూరులో ముదురుతున్న వివాదం
- ప్రధాన అర్చకుడికి పోటీలో పైరవీలు
- 2016 నుంచి పాలక మండలి లేదు
- నిర్వహణలో నిర్లక్ష్యం
- అసిస్టెంట్ కమిషనర్ స్థాయి పర్యవేక్షణలోనూ నియంత్రణ కరవు
- హుండీ ఆదాయం కోట్లలో ఉన్నా.. వసతులు శూన్యం..





ములుగు జిల్లా మంగపేట మండల సరిహద్దుల్లో ఉన్న మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం తెలంగాణలో అత్యంత పురాతన, పౌరాణిక, భక్తిపరమైన క్షేత్రాలలో ఒకటి. ఈ ఆలయాన్ని భక్తులు "సాక్షాత్తు లక్ష్మీనరసింహ స్వామియే ప్రత్యక్షంగా కొలువున్న క్షేత్రం" అని భావిస్తారు. దేవుని మహిమాన్వితం, ఆలయ ప్రాచీనత, పూజా సంప్రదాయాల పవిత్రత.. ఇవి అన్నీ కలిసి ఈ ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టాయి. అభివృద్ధి లేని కాలంలోనే మల్లూరు మహిమాన్వితం వెలిగింది. ఒకప్పుడు ఈ ప్రాంతంలో రహదారులు, వసతి సౌకర్యాలు లేని కాలంలోనూ.. మల్లూరు స్వామి ప్రభావం మాత్రం తగ్గలేదు. నలుమూలల నుండి భక్తులు నడుచుకుంటూ, అడవుల మధ్య గుండా, ఎడారిలాంటి మార్గాలు దాటి స్వామిని దర్శించేందుకు వచ్చేవారు. స్వామివారి సంరక్షణ, అనుగ్రహం, మొక్కులు తీర్చే మహిమ వలన ఈ క్షేత్రం ప్రజల నిత్య విశ్వాసానికి చిహ్నం అయింది. ప్రతి సంవత్సరం జ్యేష్ఠ పౌర్ణమి, కార్తీక దీపోత్సవం, నరసింహ జయంతి ఇలాంటివి జరిగినప్పుడు ఆలయ పరిసరాలు లక్షలాది భక్తులతో కిటకిటలాడేవి. ఈ దేవాలయానికి ఉన్న అనూరణ, ప్రాభవం, శ్రద్ధ ఇవి ఎప్పటికీ తగ్గని విలువలు.

\- మంగపేట, డిడి 9 వార్త

వివరాలు 2లో

# భద్రాచలంలో అధికారుల నిర్లక్ష్యం

## బడి ముందే చెత్తాచెదారం

ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే నిప్పు! పిల్లల ప్రాణాలకు ముప్పు

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజల, ముఖ్యంగా విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతోంది. పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీసు మరియు టెలిఫోన్ ఆఫీస్ ముందు పేరుకుపోయిన చెత్తాచెదారం, పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి, అలాగే సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అత్యంత ప్రమాదకరంగా మారింది.

భద్రాచలం, (డిడి9 వార్త)

10లో..





- కళ్ళెదుటే ప్రమాదకర పరిస్థితి:
- విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- పంచాయతీ అధికారుల వైఫల్యం
- ఎక్కడికి పోయాయి చెత్త ట్రాక్టర్లు?




# మీరిచ్చే డబ్బులు, గిఫ్టులు మాకొద్దు

## అభివృద్ధి కోసమే మా ఓటు!


- మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు ఏర్పాటు చేయండి
- భద్రాచలం 1వ వార్డు ఓటర్ల ఆవేదన
- శ్రీరాముని భక్తుల ఇక్కట్లు తొలగించండి
- చాకలి బజారు ప్రజల ఆవేదన
- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు వినూత్నంగా విజ్ఞప్తి


9లో..






# పురోహితుల పంచాయితీ..





- మల్లూరులో ముదురుతున్న వివాదం
- ప్రధాన అర్చకుడికి పోటీలో పైరవీలు
- **2016** నుంచి పాలక మండలి లేదు
- నిర్వహణలో నిర్లక్ష్యం
- అసిస్టెంట్ కమిషనర్ స్థాయి పర్యవేక్షణలోనూ నియంత్రణ కరవు
- హుండీ ఆదాయం కోట్లలో ఉన్నా.. వసతులు శూన్యం..

**మంగపేట డిసెంబర్ 6 డిడి 9 వార్త :** మంగపేట మండలంలోని చారిత్రక వైభవం కలిగిన శ్రీ మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఆలయం గత మూడు నెలలుగా పూజారి విధుల విషయంలో తీవ్ర అంతర్గత పోరుకు వేదికైంది. ఇటీవల ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు పదవీ విరమణ చేయడంతో ఖాళీ అయిన పదవిలో రాజకీయ ప్రభావంతో నియామకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆలయంలో శేఖర్ వర్మ, ఈశ్వర్ చంద్ర, పవన్ కుమార్ పూజారులుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ప్రధాన అర్చకుని పదవికి శేఖర్ పూజారి అల్లుడు రాజేష్ శర్మను రాజకీయ పైరవీతో పదవిలోకి చేర్చినట్లు స్థానిక వర్గాలు ఆరోపిస్తున్నాయి. గతంలో పరిచారిక స్థానం భర్తీకి దేవదాయ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా, శేఖర్ కుమారుడు కూడా తనకున్న రాజకీయ పరిచయాలతో పరిచారిక పదవిలో కొనసాగుతున్నారని సమాచారం. ఇప్పటికే పరిచారకునిగా పనిచేస్తున్న ఈశ్వర్ చంద్‌కు ప్రధాన అర్చకుడి ప్రమోషన్ కోసం హైదరాబాదులో ఉన్న ఉన్నతాధికారులను కలుస్తూ తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసింది. దీనిపై మాజీ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు, పరిచారకుడు పవన్ కుమార్ కలిసి దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వైష్ణవ ఆలయం కావున, ఆగమశాస్త్రం ప్రకారం బ్రాహ్మణులకే అర్చక హక్కులు ఉంటాయి. ఆలయ పూజారులుగా వంశపారంపర్యంగా కొనసాగుతున్నవారికి మాత్రమే అర్హత ఉన్నది అని వారు పేర్కొన్నారు.

## ఆలయ అభివృద్ధి నిలిచిపోయిన పరిస్థితి...


- 2016 నుంచి ఆలయ పాలక మండలి లేకపోవడం
- అసిస్టెంట్ కమిషనర్ స్థాయి పర్యవేక్షణలోనూ సమర్థవంతమైన నిర్వహణ లేకపోవడం
- భక్తులకు కనీస సౌకర్యాలే లేని పరిస్థితి
- హుండీ ఆదాయం కోట్లలో వచ్చినా వినియోగం ప్రశ్నార్థకం
- ప్రసాదం సరఫరా కుదేలై భక్తులు ఇబ్బందులు

## స్థానికుల అభిప్రాయం:

- రోజు వేలాది భక్తులు తరలివచ్చే క్షేత్రం ఇది.
- అధికారుల పర్యవేక్షణ లోపంతో పూజారుల నుంచి సిబ్బంది వరకు ఆలయాన్ని ఎవరి ఇష్టానుసారంగా నడుపుతున్నారు.
- పురాతనమైన ఈమాచల క్షేత్రం ప్రతిష్టకు రాజకీయం మచ్చ తెస్తోందని భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

## గ్రామస్తుల డిమాండ్

- దేవదాయ శాఖ మంత్రి మరియు కమిషనర్ తక్ష చర్యలు చేపట్టి
- ఆలయంలో నెలకొన్న రాజకీయ అంతర్యుద్ధాన్ని అరికట్టి
- ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి."



**ములుగు జిల్లా మంగపేట మండల సరిహద్దుల్లో ఉన్న మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం తెలంగాణలో అత్యంత పురాతన, పౌరాణిక, భక్తిపరమైన క్షేత్రాలలో ఒకటి. ఈ ఆలయాన్ని భక్తులు "సాక్షాత్తు లక్ష్మీనరసింహ స్వామియే ప్రత్యక్షంగా కొలువున్న క్షేత్రం" అని భావిస్తారు. దేవుని మహిమాన్వితం, ఆలయ ప్రాచీనత, పూజా సంప్రదాయాల పవిత్రత——ఇవి అన్నీ కలిసి ఈ ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టాయి. అభివృద్ధి లేని కాలంలోనే మల్లూరు మహిమాన్వితం వెలిగింది. ఒకప్పుడు ఈ ప్రాంతంలో రహదారులు, వసతి సౌకర్యాలు లేని కాలంలోనూ... మల్లూరు స్వామి ప్రభావం మాత్రం తగ్గలేదు. నలుమూలల నుండి భక్తులు నడుచుకుంటూ, అడవుల మధ్య గుండా, ఎడారిలాంటి మార్గాలు దాటి స్వామిని దర్శించేందుకు వచ్చేవారు. స్వామివారి సంరక్షణ, అనుగ్రహం, మొక్కులు తీర్చే మహిమ వలన ఈ క్షేత్రం ప్రజల నిత్య విశ్వాసానికి చిహ్నం అయింది. ప్రతి సంవత్సరం జ్యేష్ఠ పౌర్ణమి, కార్తీక దీపోత్సవం, నరసింహ జయంతి ఇలాంటివి జరిగినప్పుడు ఆలయ పరిసరాలు లక్షలాది భక్తులతో కిటకిటలాడేవి. ఈ దేవాలయానికి ఉన్న అనూరణ, ప్రాభవం, శ్రద్ధ ఇవి ఎప్పటికీ తగ్గని విలువలు.**









# పురపాలక సంఘం ఎన్నికల ముందు డబుల్ ట్రబుల్ ?

- పేదవారినే ఎంపిక చేయండి.
- మాకో సొంత ఇల్లు కావాలి

హుజురాబాద్ డిసెంబర్ 6 ( డీడీ9, వార్త ):

ఈనెల చివరి ఆఖరిలో పురపాలక సంఘం ఎన్నికలు సమీపిస్తున్నాయనే ఊహాగానాలు రాగానే హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని డబల్ బెడ్ రూమ్ అంశం తెర మీదకు వచ్చింది, సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతున్న డబుల్ బెడ్ రూమ్ ల లబ్ది దారుల పేర్లు, నిరుపేదల పేర్లు లేకపోవడం పై సర్వత్రా విమర్శలు ఎదుర్కొంటున్న మున్సిపల్ శాఖ అధికారులు, హుజురాబాద్ మున్సిపాలిటీ లో గల 30 వార్డులకు గాను 452 మంది లబ్ది దారులు ఎంపికైనట్లు, అధికారికంగా ప్రకటించి లబ్ది దారులకు పత్రాలు త్వరలోనే అందజేస్తారని హుజురాబాద్ పట్టణం లో చర్చ జరుగుతుంది. కాగా సోషల్ మీడియా వేదికగా ఇల్లు ఉన్న వారికే డబుల్ బెడ్ రూమ్ లు కిరాయి దారులకు లేవు అనే సందేశంతో అధికారుల తీరును ప్రశ్నిస్తూ మెస్సేజ్ లు వస్తున్నాయి.

దశాబ్ద కాలంగా కలలు గన్న పేదవాడి సొంతింటి కల నెరవేరేలా లేదని ఒక పక్క పేదవాడు , పార్టీ ల జెండాలు మోసిన ఫలితం కూడా లేదని ఇంకో పక్క కార్యకర్తలు నిరుత్సాహం లో ఉండగా, ఇల్లు ఉన్న వారికే డబల్ బెడ్ రూమ్ ల లిస్ట్ సామాన్య పేదవాడిని కలవరపెడుతుంది.

గతం లో డబుల్ బెడ్ రూమ్ లు దరఖాస్తు చేసుకున్న వారి నుండి సొంత జాగా ఉన్న వారికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత సహాయం చేస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం సహాయం కూడా లేక పోలేదు, అలా కొంత మేరకు లబ్ది దారులకు ఇందిరమ్మ ఇళ్ల విషయం లో ఊరట లభించడం తో డబుల్ బెడ్ రూమ్ విషయం లో పోటీ తగ్గి పోయింది,

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఇసుక, ఇటుక , సిమెంట్ ఐరన్ ధరలు ఒక్క సరిగా పెరగడం సామాన్యుడికి ఇల్లు కట్టుకోవడం సవాల్ గానే మారింది. కానీ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ పంపకాల విషయం అధికారుల చేతిలోకి వెళ్లడంతో వారు పూర్తిగా పరిశీలన చేయక ఇల్లు ఉన్న వాళ్ళకు , ఆర్థికంగా బలంగా వాళ్లకు , పైరవీ కారుల చేతుల్లోకి డబుల్ బెడ్ రూమ్ లబ్ది దారుల ఎంపిక జరిగినట్టు ప్రజలు చర్చించు కుంటున్నారు .



పేదవారినే ఎంపిక చేయండి : ప్రజా సంఘాలు

ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవాడి సొంతింటి కల నేర వేరడానికే గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ పథకం ప్రవేశ పెట్టినా అది అందని ద్రాక్షలా అయ్యింది. రాష్ట్ర రాజకీయాలను అతలాకుతలం చేసిన హుజురాబాద్ రాజకీయాలు , సామాన్యుడి సొంతింటి కల నెరవేర్చక త్వరలో డబుల్ బెడ్ రూమ్ ల పంపిణి అని వచ్చిన ప్రతి ఎన్నికకు ముందు ప్రచార ఆర్భాటాలుగా మారాయి . ఒక్కోసారి ఇస్తే కొందరికే లాభం మిగతా వారికీ లభించక ఓటు బ్యాంకు నష్ట పోతామని అంచనాల్లో అవి పూర్తిగా ఎవరికీ లభించక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వాటిపై ఆశ పెట్టుకున్న జెండా మోసిన కార్యకర్తలు రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవడం తో తీవ్ర నిరాశలో ఉన్నారు. మున్సిపల్ ఎలక్షన్ లు సమీపిస్తుండటం తో మళ్ళీ డబుల్ రూమ్ అంశం తెర మీదకు రావడం తో పేదవారు ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు. అయితే పార్టీ లకు అతీతంగా పేదవాళ్ల కు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లు అందించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి

**మాకో సొంత ఇల్లు కావాలి : - కిరాయి దారులు**

అద్దె ఇంట్లో ఉంటూ ఎన్నో అవమానాలను దిగ మింగుతున్నాం, పేదవారుగా పుట్టడమే తప్పయింది. నిత్యావసరాల ధరలు, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు పెరిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని మాకొ సొంత ఇల్లు కావాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, మీ సేవ లో డబుల్ బెడ్ రూమ్ కోసం ఎన్నో సార్లు దరఖాస్తు చేసుకున్నామని వాపోయారు.

కిరాయి దారుల కుటుంబం లో ఎవరైనా చనిపోతే, శవం ఇంట్లో ఉండ కూడదని ఇంటి యజమాని అనడంతో రోడ్డున పడ్డామని , సొంత ఇల్లు లేక స్మశాన వాటిక ఎదురుగ ఉన్న మునిసిపాలిటీ విడిది గదిలో 11 రోజులు ఖర్మ కాండలు చేసుకున్నామని, ఎన్నో అమానవీయ కోణాలను చెప్పుకొచ్చారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదవాడి సొంతింటి కల నెరవేరక పోగా దళారుల జేబులు నిండు తున్నాయని ఒక్కో డబుల్ బెడ్ రూమ్ కి యాభై వేల రూపాయలు అధికార పార్టీ రాజకీయ నాయకుల అనుచరులు వసూల్ చేసారని సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు .

# ఈశ్వర చారి మృతికి దుద్దిళ్ల శ్రీధర్ బాధ్యత వహించాలే...

- బీసీల జీవితాల్లో వెలుగుల కోసమే ఈశ్వర చారి ప్రాణాలు అర్పించిండు
- బీసీలు అబివృద్ధి చెందకుండా అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




డిసెంబర్ 6 ( డీడీ9, వార్త ):

బీసీల కోసమే మానీఫెస్టో రాస్తున్నఅని ప్రగల్బాలు పలికిన మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈశ్వరా చారీ మృతికి బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్‌ల విషయంలో ఆత్మహత్య చేసుకుని వీరమరణం పొందిన ఈశ్వరా చారీ మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారంసాయంత్రం మంథని పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ

81శాతం ఉన్న బీసీల జీవితాల్లో వెలుగులు రావాలని, విద్య ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్ రావాలని ఒంటిపై కిరోసిన్ పోసుకుని తన ప్రాణాలను అర్పించిన సాయి ఈశ్వరచారీ మృతికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం సాధించుకున్నా అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగా కాంగ్రెస పార్టీని నమ్మిన బీసీలు ఇప్పటికిఅణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రంగంలో అభివృద్ధి చెందకుండా దేశంలో బీసీలను నిర్వీర్యం చేస్తూ ముందుకువెళ్తున్న కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకున్న మేధావులు నోరు విప్పకపోవడం మూలంగానే ఈశ్వర చారి వంటివాళ్ల మరణానికి కారణమనే విషయాన్నిప్రతి ఒక్కరు గమనించాలన్నారు. 1953లో కాకా ఖలేల్కర్ కమీషన్, బీపీ మండల్ కమీషన్‌ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు బీసీలను అణగతొక్కడం ఆనవాయితీగా మారిందన్నారు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ రేవంత్‌రెడ్డి వరకు బీసీలను అణిచివేయడంలో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమరించారు. ఎన్నికలకు ముందు బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్‌లు ఇస్తామని మోసం చేశారని ఇందులో మానీఫెస్టోకమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. ఇందులో నాడు నెహ్రూ ఇందిరాగాంధీ అయితే నేడు దుదిళ్ల శ్రీధర్ ఒక్కటే సామాజిక వర్గమన్నారు. ఎక్కువ శాతం ఉన్న బీసీలను సర్పంచ్ ఎంపీటీసీలకే పరిమితం చేస్తున్నారని, సీఎం, పీఎం కుర్చీలకు వస్తారని అణిచివేస్తున్నారని ఆయన వాపోయారు. ఆనాడు మానీఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఈ కులంలో పుడుతా అనుకోలే ఈ కులంలో పుట్టినా మీకోసం మానీపెస్టో రాస్తున్నా అని ప్రగల్బాలు పలికిండని అన్నారు. మొదటగా ఎంబీసీ కార్పోరేషన్ పెడుతా అని బీసీలను వాడుకున్నడని, బీసీల రిజర్వేషన్ పక్కకు పెడితే ఒక్క కార్పోరేషన్ వేయలే ఒక్క కాంట్రాక్టర్‌లలో రిజర్వేషన్ కల్పించలేదన్నారు. బీసీ రిజర్వేషన్‌లు అంటే పార్లమెంట్‌కు పోయి రావాలే కానీ మీ చేతిలో ఉన్న విద్య ఉద్యోగాలు, కాంట్రాక్ట్‌లలో రిజర్వేషన్‌లలో ఇస్తానని ఇవ్వలేదన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓటేసే యంత్రాలుగా ప్రజలను చూస్తన్నరే తప్ప ప్రజలకు మంచి జరుగాలే అభివృద్ధి చెందాలని ఆలోచించలేదని ఆయన అన్నారు. ఈశ్వరచారీ మృతికి కారణమైన మానీఫెస్టో చైర్మన్, రాష్ట్ర ముఖ్యంత్రి మర్డర్ కేసు పెట్లాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను వాడుకుని ఒక చావుకు కారణమైన వాళ్లు ఈ సమాజానికిసమాధానం చెప్పాలన్నారు. కానీ చనవిపోయి సాధించేది ఏమీలేదని బతికి మన ఓటు విలువ బలం గొప్పతనాన్ని చాటిచెప్పాలని ఆయన హితవు పలికారు. పేద వాడైనా కోటీశ్వరుడైనా తన ఓటు హక్కును సీక్రెట్‌గా వినియోగించుకోవాలని ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందిచారని గుర్తుచేశారు. దేశమంతా బీసీలకు వాడుకుని అధికారం చేజిక్కించుకోవాలని చూసిన కాంగ్రెస్‌కు బీహార్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం శ్రీకాంత చారీ ప్రాణ త్యాగం చేస్తే ఈనాడు బీసీల కోసం ఈశ్వర చారి త్యాగం చేశారని, ఆయన త్యాగం వృదా పోదని ఆయన అన్నారు...



# సేవాస్ఫూర్తిని అలవర్చుకోవాలే...

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని డిసెంబర్ 06 (డిడి 9 వార్త);

ప్రతి ఒక్కరు సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో ముందుకు వెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణం లోని పోచమ్మవాడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్తయ్య తన కుమారునీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులకు టవల్‌స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల స్మార్థకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, పిల్లి సత్తయ్యను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పేదవారికి సేవ చేయడంలో ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తన పిల్లల జ్ఞాపకార్థంగా పిల్లి సత్తయ్య ఇలాంటి సామాజిక కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.



# అంతర్గం మండల కేంద్రంలో అంబేద్కర్ కు పూలమాల వేసినఎమ్మెల్యే రాజు ఠాగూర్ సతీమణి మనలి

(డి డి 9 వార్త), డిసెంబర్ 06

పెద్దపల్లి జిల్లా

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ప్రధాన అంబేద్కర్ చౌక్ వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండి బెల్లి రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ హాజరై అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వెయ్యటం జరిగింది.ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ రాజ్యాంగపరంగా కుల, మతాలకతీతంగా ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తూ వారి హక్కులను పొందడం, అంబేద్కర్ మనకు పెట్టిన భిక్ష అని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మన ప్రతి ఒక్కరిపై ఉందని అంబేద్కర్ లేకుంటే మనం బ్రిటిష్ వారికి బానిసలుగా ఉండేవారిమని అంబేద్కర్ తోనే మనం బానిస బతుకుల నుండి విముక్తి పొంది విద్య, వైద్య, రాజకీయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అంబేద్కర్ మనకు ఇచ్చినటువంటి హక్కులను గుర్తు చేసుకోవడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనలి ఠాగూర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మనాలి ఠాగూర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇండిబెల్లి రవికుమార్, రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్,రమేష్, లింగస్వామి, డాక్టర్ రమేష్,అంగోత్ సూరినాయక్, ఇండిబెల్లిరామకృష్ణ(విజయ్),కుర్ర శ్రీనివాస్, గంటసాల నాగరాజు,గిట్ల శంకర్ రెడ్డి, పుదారి సత్తయ్య గౌడ్,గాదె సుధాకర్, భూషి పాక సంతోష్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలే...

**మంథని డిసెంబర్ 06 (డిడి 9 వార్త)**

రాజ్యాంగం అందించిన బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అణగారిన వర్గాల కోసం గొప్పగా ఆలోచన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు, ఓటు హక్కు ఇచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అంబేద్కర్ అందరివాడిగా అర్థం చేసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



# కోల్డ్ వేవ్ అలర్ట్..

- **తెలంగాణ పై చలి పంజా..**
- **రాబోయే పది రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు..**

**మణుగూరు.డిసెంబర్6 (డి డి 9వార్త)**

తెలంగాణ లో కోల్డ్ వేవ్ ప్రారంభమైందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. ఉత్తర తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల్లో ఈ ఉదయం అత్యల్పంగా 8.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. ఆదిలాబాద్,నిజామాబాద్,సంగారెడ్డి,వికారాబాద్, మెదక్ జిల్లాలోనూ సింగిల్ డిజిట్ టెంపరేచర్ నమోదైంది. ఈరోజు రాత్రి నుంచి కోల్డ్ వేవ్ ప్రభావం పెరుగుతుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

రాబోయే పది రోజులు తెలంగాణ లో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతాయని.., ప్రజలు చలిని తట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రారంభమై రాష్ట్రం మొత్తం వ్యాపిస్తుందని ప్రకటించింది.తెల్లవారుజాము వేళల్లో విపరీతమైన పొగమంచు ఉంటుందని ఆ సమయాల్లో ప్రయాణాలు చేసేవారు అత్యవసరం అయితే తప్ప,ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చలికాలంలో శ్వాస కోశ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ డాక్టర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్న పిల్లలను చలిగాలిలో తిప్పకుండా వెచ్చని వాతావరణం లో ఉండేలా తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వృద్ధులు, దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

# ఎన్నికల కోడ్ కు ప్రతి ఒక్కరు లోబడి ఉండాలి...

- **ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కోవడం కోసం ఏర్పాట్లు....**
- **గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**మంథని డిసెంబర్ 06 (డిడి 9 వార్త);**

రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా మంథని సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో లద్నపూర్, రామకృష్ణ పూర్, పుట్టపాక, అడివి సోమనపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు. వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం చట్టపరంగా నేరమని వివరించారు. గ్రామంలో శాంతిని భంగం చేసే ఏదైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సూచించారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్ ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్ఠాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పమన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని.. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. డీసీపీ గారి వెంట మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ ఐ రమేష్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, పాల్గొన్నారు.

# జిల్లా లోని చిత్తడి నేలల వివరాలను సమర్పించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డిసెంబర్06 డి డి 9 వార్త ములుగు.**

జిల్లాలో క్షేత్ర స్థాయిలో కమిటీ పర్యటించి చిత్తడి నేలల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ములుగు జిల్లాలో చిత్తడి నేలలు, దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు.

కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్,


డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి ఏ ఓ సురేష్ కుమార్, డి ఐ ఓ అప్పలనాయుడు, డి పి ఓ శ్రీధర్, జిల్లా మత్స్య శాఖ అధికారి సాల్మన్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన

# అంబేడ్కర్ యువజన సంఘం మంగపేట

**మంగపేట డిసెంబర్ 6 డిడి 9 వార్త**




ములుగు జిల్లా, మంగపేట మండలం — ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో 1033/77 తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 69వ వర్ధంతి శ్రద్ధాంజలి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ మాట్లాడుతు అంబేడ్కర్ జీవితం త్యాగమయం కర్మమయం తపోమయం. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేత. ఆయన పాండిత్యం, నాయకత్వ లక్షణాలు సమాజానికి మార్గదర్శకం. సమానత్వం కోసం చేసిన సుదీర్ఘ పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం అన్నారు.

విద్య, పోరాటం, సంఘటన, పునర్నిర్మాణం, ఐక్యత — ఈ ఐదు సూత్రాలను ప్రజలకు వారసత్వంగా ఇచ్చిన అరుదైన విప్లవ వాది అంబేడ్కర్ అని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుని వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, ఆశా వర్కర్లు, యాసం హరీష్, ఇసంపెల్లి సురేందర్, లంజపెల్లి సారయ్య, కుంకుట్ల శ్రీనివాస్, లంజపెల్లి తరుణ్, లంజపెల్లి సిద్దు, అడ్డూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికల లలో ఎన్నికల ప్రక్రియ

# పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

- **ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**డిసెంబర్ 06. డిడి 9 వార్త ములుగు.**

ములుగు జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు (17.12.2025) జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి (MCC) అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.

అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**మంథని డిసెంబర్ 06 (డిడి 9 వార్త):**

రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేశారు. రాజకీయ పార్టీలకతీతంగా బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని కొనియాడారు. ప్రపంచ మేధావి తాను రాసిన రాజ్యాంగం ఓటు ద్వారానే సమానత్వం సమాన న్యాయం అని చెప్పిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం భారతదేశానికే ఒక స్ఫూర్తిగా నిలిచింది ప్రపంచ దేశాలన్నీ మన దేశం వైపు చూస్తున్న అంటే ఇక్కడ ఆయన రాసిన రాజ్యాంగం పరిపాలన ఓటు ద్వారానే హక్కు కుల మత భేద ధనిక అని లేకుండా అందరికీ సమాన హక్కు తోటి రాజ్యాంగాన్ని అమలు చేసే ఘనత ఒక భారతదేశానికే దక్కింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ సెంటర్ కాలనీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ సీనియర్ నాయకుడు సురేష్ టిఆర్ఎస్ నాయకుడు తిరుపతి పాల్గొన్నారు.

# వృద్ధురాలికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**మంగపేట డిసెంబర్06 డీడీ9 వార్త**

మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి కి చెందినటువంటి మూల లక్ష్మీప్రసన్న అనే వృద్ధురాలు గత కొన్ని సంవత్సరాలుగా మంగపేట యూనియన్ బ్యాంక్ పక్కన ఉన్నటువంటి మయూరి స్టూడియో ముందు కూర్చొని బ్యాంకు కు వచ్చేటువంటి కస్టమర్లు బ్యాంకు కు సంబంధించిన ఫామ్స్ ఫిలప్ చేస్తూ కస్టమర్లు ఎంతోకొంత ఇచ్చే అటువంటి డబ్బులతో జీవనం కొనసాగిస్తూ ఉంటుంది కానీ ఆ వృద్ధురాలు కూర్చొని రాయడానికి ఇబ్బందికరంగా ఉండటంతో ఈ విషయాన్ని గ్రహించిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో లక్ష్మీ ప్రసన్న కి ఈరోజు కూర్చొని రాయడానికి ఒక బెంచిని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ , కార్యదర్శి బండపల్లి రవి , కోశాధికారి గగ్గూరి మహేష్, సలహాదారులుకోలగట్ల నరేష్ రెడ్డి , గడ్డి శ్రీనివాస్ ఇప్పాల నరేష్ చిప్ప వెంకన్న , చిప్ప లక్షింపతి, కార్యవర్గ సభ్యులు బోడ జయరాజ్,బండి లక్ష్మణ్,సుద్ధమల్ల విజయ్ పాల్గొన్నారు





## అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించిన జెన్ కొ విద్యుత్ శాఖ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ సంఘం నాయకులు

- **అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా- ఆర్ టి ఎస్ బి థర్మల్ పవర్ స్టేషన్ ఎస్ఇ దాసరి శంకరయ్య, సీఐ ప్రవీణ్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా, ( డిడి 9 వార్త): డిసెంబర్ 07**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణం లోని ప్రధాన అంబేద్కర్ చౌక్ వద్ద జెన్కో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సి ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు రాజ్యాంగం ద్వారా దేశానికి దిశ దశ పాలన అధికారం తదితర హక్కులు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు సాధించి పెట్టారని, అంబేద్కర్ ను కేవలం ఎస్సీ,ఎస్టీ దళితులకు పరిమితం చేయడం సరి కాదని, అంబేద్కర్ అంటేనే బడుగు, బలహీన, బహుజన, ఓసి,బిసి లు కూడా అంబేద్కర్ చేసినటువంటి సేవలను, రాజ్యాంగం ద్వారా మనకు ఇచ్చినటువంటి హక్కులను వినియోగించుకుంటూ, అంబేద్కర్ ను స్మరించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రధాన కార్యదర్శి జాగటి శ్రీకాంత్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మామిడి మల్లేష్, డి. శ్రీనివాస్, ఉప్పల్ రావు బుర్రి శ్రీనివాస్, ఫంగ.శంకర్, ట్రాన్స్కో నాయకులు వడ్డేపల్లి సురేష్,అంబేద్కర్ సంఘ నాయకులు మానుమండ్ల రమేష్,స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి నాయకులు కుక్క గంగ ప్రసాద్, అల్లి గణేష్, కాలువల మహేందర్,ఓసి యూనియన్ నాయకులు టి కృష్ణమూర్తి, అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రికి 'శ్రీ రామ రక్ష' మానే రామకృష్ణ

- **"మానే తోనే భద్రాద్రి అభివృద్ధి సాధ్యం":**
- **ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తూ**
- **మానే గెలుపు కోరుతూ పట్టణంలో ఎమ్మెల్సీ తాతా మధు విస్తృత ప్రచారం**
- **"ప్రతీ చోట, ప్రతీ నోట ఒకటే మాట - మానే నే మా సర్పంచ్" అంటున్న ప్రజలు**





**భద్రాచలం, డిసెంబర్ 6 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ గెలుపు అనివార్యమని, ఆయన భద్రాద్రికి 'శ్రీ రామ రక్ష' వంటి వారని ఎమ్మెల్సీ తాతా మధు స్పష్టం చేశారు. సీపీఎం, గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బరిలోకి దిగిన మానే రామకృష్ణ మరియు కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధు గురువారం పట్టణంలోని 15, 17 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

**ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తూ..**

"ప్రతీ చోట, ప్రతీ నోట ఒకటే మాట మానే నే మా సర్పంచ్" అంటూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, భద్రాచలం గ్రామ సర్పంచిగా పనిచేయడానికి అన్ని అర్హతలు మానే రామకృష్ణకు ఉన్నాయని, ఆయన తప్పక గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. "మానే తోనే భద్రాద్రి అభివృద్ధి సాధ్యం" అని ఉద్ఘాటించారు. ప్రచారంలో మానే రామకృష్ణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.

**BRS సంక్షేమ పాలనను గుర్తు చేస్తూ..**

ప్రజలకు సేవ చేసేవారిని తప్పక గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపయోగపడ్డాయో గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా ఉందని, ఇది ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈనెల 11వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన భద్రాచలం ప్రజలను కోరారు. మరోవైపు మానే రామకృష్ణ సతీమణి మానే గెలుపు కోసం ఇంటింటి కి వెళ్ళి ప్రజలను , మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ఈ సారి ఎన్నికల్లో అమూల్యమైన ఓటును లేడీ పర్స్ పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణతో పాటు స్థానిక నాయకులు, వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు పట్టణంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు..

**మణుగూరు.డిసెంబర్6 (డి డి 9వార్త)**

గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం ఉదయం రెవెన్యూ అధికారులు,పోలీసు క్లూ బృందం మరియు ప్రత్యేక ఎన్నికల స్క్వాడ్ అధికారుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలను చేపట్టారు.24 గంటలూ వాహన తనిఖీలు కొనసాగుతాయని, అక్రమ నగదు తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా నగదు తరలింపు పైన ప్రత్యేక నిఘా ఉంటుందని 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన పత్రాలను వెంట తీసుకు వెళ్లాల్సి ఉంటుందని లేకుంటే ఆ నగదు ను సీజ్ చేసి ఎన్నికలు ముగిసిన తరువాత ఆధారాలు చూపిస్తే వాటిని తిరిగి ఇచ్చే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.



# ఏటూరునాగారం లో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా

## – నివాళులర్పించిన చిట్టిమల్ల సమ్మయ్య

**మంగపేట డిసెంబర్ 06డీడీ 9వార్త**

ఏటూరు నాగారం లో విజ్ఞాన సూర్యుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, జాతీయ మాలమహానాడు - తెలంగాణ కు చెందిన రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య అంబేద్కర్ ప్రతిమకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా అందించిన సమానత్వ హక్కులు, సామాజిక న్యాయం కోసం చేసిన మహోన్నత పోరాటం గురించి గుర్తుచేశారు. ఇంకా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని జై భీమ్ - జై అంబేద్కర్ నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

- **మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన**
- **సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ఫెడ్ హైదరాబాద్.**



**డిసెంబర్ 6 డిడి 9 వార్త ములుగు.**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్ విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 6.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ?లేదా ? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆయన హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ జయ ప్రకాష్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మేడారంలో జోరందుకున్న స్థానిక ఎన్నికల ప్రచారం

- **ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం......**
- **మేడారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పీరీల భారతి - వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు......**

**తాడ్వాయి ( డిసెంబర్ 06 డిడి 9 వార్త )**

:-

మండలంలోని మేడారం గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పీరిల భారతి వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.... ప్రచారంలో భాగంగా మేడారం గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి పీర్ల భారతి వెంకన్న గార్లకు ప్రజలు ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు.... అధికార పార్టీ కి ఓటే ద్దాం , మేడారం గ్రామ అభివృద్ధికి బటేద్దాం అనే నినాదంతో ప్రజల ముందుకు వెళుతూ



ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , వార్డు అభ్యర్థి సభ్యులు , మహిళా నాయకురాలు , తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈశ్వరచారి కి ఘనంగా నివాళులు

**మంథని డిసెంబర్ 06 (డిడి9 వార్త) :**

బీసీ రిజర్వేషన్లను 42 శాతం వెంటనే అమలు చేయాలని ప్రాణత్యాగం చేసిన ఈశ్వరచారికి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శనివారం పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార దుకాణాలను బంద్ పాటించారు. సాయంత్రం స్వర్ణకార సంఘ భవనం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఈశ్వరచారి కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈశ్వరచారి ప్రాణత్యాగం ఊరికే పోరాదని ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదంపురం విజయకుమార్, స్వర్ణకార సంఘం నాయకులు వంగల తిరుమలేష్, పూసాల బాలాజీ, సిరికొండ నాగన్న, కొమురోజు వేణు, బీసీ సంఘం నాయకులు పెండ్యాల రాంకుమార్, ప్రవీణ్, కొండపాక సత్య ప్రకాష్, రావుల చంద్రయ్య, గర్రెపల్లి సత్య నారాయణ, లక్ష్మణ్, బండారి ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# భద్రాచలం 'వికాసం' విద్యార్థులకు 60 వేల క్రీడా సామాగ్రి అందజేత!

- **టేబుల్ టెన్నిస్ క్రీడను ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**
- **ఐటిడిఏ పిఓ దంపతుల ఔదార్యం చాటారు.**



**భద్రాచలం, డిసెంబర్ 06 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో, ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వికాసం పాఠశాల (చెవిటి, మూగ, రేచీకటి విద్యార్థుల పాఠశాల) బాల బాలికలకు ఇవాళ శుభ వార్త అందింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ దంపతులు పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపి, వారిలో క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు గాను 60,000 విలువైన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సామాగ్రిలో ప్రత్యేకంగా 46,000 వ్యయంతో కొనుగోలు చేసిన టేబుల్ టెన్నిస్ సెట్, చెస్, క్యారం బోర్డు, టెన్నికాయిట్ వంటి వస్తువులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల పరిధిలో ఉన్న వికాసం పాఠశాలల్లో మొట్టమొదటిసారిగా భద్రాచలం వికాసం స్కూల్లోనే టేబుల్ టెన్నిస్ క్రీడను ప్రారంభించడం జరిగిందని పీవో రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. కరోనా కారణంగా 2022 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ పాఠశాలలో ప్రస్తుతం 1 నుంచి 8వ తరగతి వరకు 60 మంది దివ్యాంగ బాల బాలికలు (ఆడపిల్లలు 38, మగ పిల్లలు 22) విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 48 మంది చెవిటిమూగ పిల్లలు, 12 మంది రేచీకటి ఉన్న పిల్లలు ఉన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి, సిబ్బందికి వేతనాలు చెల్లించడానికి ఐటీడీఏ ద్వారా నిధులు సమకూరుస్తున్నట్లు పీవో వెల్లడించారు. పాఠశాల అభివృద్ధికి నిధుల కోసం న్యూఢిల్లీలోని మోటా సంస్థకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఉపాధ్యాయులు ప్రియాంక, కృష్ణవేణి, అరుణ పాల్గొన్నారు.





# జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

- **గొంది సరిత గారి గెలుపు తథ్యం....**
- **గొంది సరిత గారి బ్యాట్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ....**
- **బజ్జీలు వేస్తూ ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గొంది సరిత.**

**తాడ్వాయి ( డిసెంబర్ 06 డిడి 9 వార్త ) :-**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరందుకుంది....ఊరట్టం గ్రామ పంచాయితి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గొంది సరిత గారి బ్యాటు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....

ప్రచారంలో భాగంగా హోటల్ వద్ద బజ్జీలు వేస్తూ ఓట్లను అభ్యర్తుస్తున్నారు. మరియు ఐదో వార్డు మరియు ఆరో వార్డు ఏడవ వార్డు 8 వ వార్డులలో గడప గడపకు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి భాటిద్దాం..... అనే నినాదంతో ప్రచారం జోరుగా కొనసాగుతుంది......

రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇస్తామని హామీ ఇస్తూ అదేవిధంగా గ్రామ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని సర్పంచ్ అభ్యర్థి గారు తెలిపారు....

ఈ కార్యక్రమంలో ఊరట్టం , కన్నెపల్లి , కొత్తూరు గ్రామాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

## అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన

# మదర్ థెరిసా బీఈడీ కళాశాల

**భద్రాచలం, డిసెంబర్ 6 (డిడి9 వార్త)**

స్థానిక మదర్ థెరిసా బీఈడీ కళాశాల ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీ తోట మల్ల వెంకటరమణ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగ నిర్మాణంలోనూ, రిజర్వేషన్ల రూపకల్పనలోనూ, ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించడంలోనూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ టి. ప్రభాకర్ గారు, డైరెక్టర్ శ్రీ టి. వెంకటరమణ గారు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, బీఈడీ కళాశాల అధ్యాపక బృందం, మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించారు.





# నవభారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్..

- **అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు..**

**మణుగూరు.డిసెంబర్6 (డి డి 9వార్త)**

రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనాడు అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం గొప్పగా ఆలోచన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఓటు హక్కు ఇచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని వారు గుర్తు చేశారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, బి సి సంఘం నాయకులు రుద్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యాచరణ వేగం

- **రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అభ్యర్థికి మద్దతు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**



**మంథని డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

మంథని నియోజకవర్గంలో శాసనసభ్యుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల ప్రకారం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను విజయం దిశగా నడిపించేందుకు పార్టీ శ్రేణులు ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతు——

“కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులే మా అధికారిక అభ్యర్థులు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ఏకతాటిపైకి వచ్చి, అభ్యర్థులను ఘన విజయం సాధింపజేయాలి” అని పిలుపునిచ్చారు. అదే విధంగా, ఆయన గ్రామస్థుల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. గ్రామ గ్రామాన తిరిగి పార్టీ బలాన్ని పెంపొందించే దిశగా ప్రచారాన్ని వేగవంతం చేసే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ శ్రేణులు, సర్పంచ్ పదవుల కోసం కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులకు పూర్తి స్థాయి మద్దతు తెలుపుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. మంథని నియోజకవర్గం మొత్తం మీద కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల పనుల్లో చురుకుదనాన్ని ప్రదర్శిస్తున్న నేపథ్యంలో, స్థానిక రాజకీయాల్లో వేడి పెరిగింది.



# ALP బొగ్గుగని పై పన్నూరు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ప్రచారం

- **మంత్రి సహకారంతో కార్మికులకు మరిన్ని సేవలు**

**మంథని డిసెంబర్ 06 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని RG-3 పరిధిలోని ALP బొగ్గు గని లో శనివారం ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పన్నూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిందం మహేష్ నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పన్నూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిందం మహేష్ ALP బొగ్గు గని లో ఎన్నికల భాగంగా దుర్గామాత గుడికి కొబ్బరికాయ కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి ఉద్యోగులు, కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడి, కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో INTUC, AITUC, సిపిఐ, సంయుక్త యూనియన్ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.




# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు నివాళులర్పించిన కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్

**భద్రాచలం డిసెంబర్ 06 ( డిడి9 వార్త )**

రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా, టీడీపీ-జనసేన బలపరుస్తున్న బీజేపీ కూటమి అభ్యర్థి బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలంలో ఘనంగా నివాళులర్పించారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి హరిశ్చంద్ర నాయక్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా. అంబేద్కర్ గారి రాజ్యాంగ దృష్టి దేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాది అని కొనియాడారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా సాధికారత మార్గాలను అనుసరించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు.

"దళితులు, గిరిజనులు, పేదలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అంబేద్కర్ భావజాలమే మా కార్యాచరణకు మార్గదర్శకం" బాణావత్ హరిశ్చంద్ర నాయక్ భద్రాచలంలో సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు కుంజా ధర్మా, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాస్, కుంజా సంతోష్, ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రాంమోహన్ రావు, నిడదవోలు నాగబాబు, బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

**బోనకల్,డిసెంబర్ 06,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది .ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి (సాహితి జూనియర్ కాలేజీ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యనభిసిస్తూ) ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధన చేస్తూ తన ఆట తీరుతో జాతీయ స్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం. జాతీయ స్థాయిలో క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా క్రీడా మరియు యువజన అధికారి (DYSO) శ్రీ సునీల్ కుమార్ రెడ్డి,జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బాలసాని విజయ కుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు,స్కూల్ గేమ్స్ అడ్వైజర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషిని,ఆయన అంకిత భావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని వారు అన్నారు. జాతీయ స్థాయిలో స్థానాన్ని సాధించేందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.




క్రీడాకారిణి సిరి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్థానం సంపాదించడం అనేది క్రీడాకారుల కల జాతీయ స్థాయిలో ఆడే అవకాశం వచ్చింది ఈ క్రీడలో ఇది ఒక పెద్ద గౌరవంగా భావిస్తానని,అందుకు మా కోచ్ సాంబమూర్తి కి నా కృతజ్ఞతలు. దీనికి కృషి, క్రమశిక్షణ మరియు క్రీడలో సరైన శిక్షణ అవసరమని,అందుకు కష్టపడి పని చేయటం,సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు డివైఎస్వో సునీల్ కుమార్ రెడ్డి,క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ గా మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# వరాల జల్లు తో దూసుకెళ్తున్న అభ్యర్థిగా ఉమా మహేశ్వరి..

**తెలుగుదేశం పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ అభ్యర్థి సర్పంచ్ ఉమా మహేశ్వరిని ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సభలో ఉమా మహేశ్వరి మాట్లాడుతూ, ప్రజలు తమకు అవకాశం ఇస్తే చిరుమల్ల గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లేందుకు వరాల జల్లు కురిపించే విధంగా పనులు చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామస్తుల సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తానని పేర్కొన్నారు..**





- **తెలుగుదేశం పార్టీ బలపరిచిన.. ఉమా**

**పినపాక కరకగూడెం, డిసెంబర్ 6( డి డి 9 వార్త) ఆర్చి...**

చిరుమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉమా మహేశ్వరిని తెలుగుదేశం పార్టీ అధికారికంగా బలపరుస్తున్నట్లు పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఉమా మహేశ్వరి మాట్లాడుతూ.. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే చిరుమల్ల గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా వరాల జల్లు కురిపించే పథకాలతో ముందుకు వస్తానని ప్రకటించారు.

**అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా కురిపించే వరాల జల్లు ..అభ్యర్థిగా ఉమా మహేశ్వరి..**

గ్రామంలో ఎంతోకాలంగా ఎదురవుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం తన తొలి ప్రాధాన్యతగా పేర్కొన్నారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందేలా ఆధునిక సాంకేతికతతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే తన లక్ష్యమని తెలిపారు.

పల్లె ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడతానని ఉమా మహేశ్వరి స్పష్టం చేశారు. ఈ క్రమంలో గ్రామంలో ఏ ఇంట్లో పెళ్లి జరిగినా ఆ ఇంటికి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు చందా నరసరావు ట్రస్ట్ ద్వారా ₹5,000 ఆర్థిక సహాయం అందించే విధానాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పథకం ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని, గ్రామ ప్రజల ఆనందాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆమె తెలుపారు.

అదేవిధంగా, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక విద్యా సహాయం అందుబాటులోకి తెస్తానని చెప్పారు. ప్రతిభ ఉన్నా ఆర్థిక సమస్యల కారణంగా చదువు ఆగిపోవడం అన్యాయం అని, అలాంటి విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి ఉన్నత విద్య కోసం పంపేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, చదువుకు ప్రాధాన్యత ఇచ్చేలా పాఠశాలల అభివృద్ధికి కూడా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా మరణం సంభవించినప్పుడు కుటుంబాలు పడే ఆర్థిక భారం అర్థం చేసుకుని, ఆ దుఃఖ సమయంలో కనీసం కొంత సహాయం అందించేందుకు ₹3,000 ఆర్థిక సాయాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇది ఒక చిన్న సహాయం మాత్రమే అయినప్పటికీ, ఆ క్లిష్ట సమయంలో గ్రామపంచాయతీ పక్కన ఉన్నట్టుగా భావించేలా చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో చేపలు పెంచే అవకాశాలను పెంపొందించేందుకు పంచాయతీలో ఉన్న కుంటలను అభివృద్ధి చేసి, చేపల సాగుకు అనుకూలంగా మార్చే పనులను చేపడతానని ఉమా మహేశ్వరి తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా గ్రామ ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని చెప్పారు. కుంటల శుభ్రత, గట్టు బలపర్చడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడం వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇక గ్రామంలో రహదారి సమస్యలు, కాలువల లేమి, విద్యుత్ సమస్యలు, వీధి లైట్లు పనిచేయకపోవడం వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని ఉమా మహేశ్వరి తెలిపారు. మహిళల సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, వృద్ధులకు పింఛన్లు సకాలంలో అందేలా కృషి, రైతులకు వ్యవసాయ పరికరాల లభ్యత వంటి అంశాలను కూడా తన ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆమె అభ్యర్థిత్వానికి సంఘీభావం తెలుపుతూ, గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకురాలిని గెలిపించడం తమ బాధ్యత అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఉమా మహేశ్వరి విజయానికి గ్రామంలో ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు...



# మీరిచ్చే డబ్బులు గిఫ్టులు మాకొద్దు

- **మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ. వీధిదీపాలు ఏర్పాటు చేయండి.**
- **భద్రాచలం 1వ వార్డు ఓటర్ల ఆవేదన**
- **అభివృద్ధి కోసమే మా ఓటు!**
- **శ్రీరాముని భక్తుల ఇక్కట్లు తొలగించండి**
- **చాకలి బజారు ప్రజల ఆవేదన**
- **ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు వినూత్నంగా విజ్ఞప్తి**




**భద్రాచలం, డిసెంబర్ 6 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామపంచాయితీ పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం రామాలయం కు పడమర మెట్లు వైపు ఎదురుగా గల విస్తా కాంప్లెక్స్ పక్కన గల చాకలి బజారు 1వ వార్డు ఓటర్లు తమ సమస్యలపై గళమెత్తి, స్థానిక ఎన్నికల అభ్యర్థులకు వినూత్న రీతిలో విజ్ఞప్తి చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు మరియు చాకలి బజారులో నివాసం ఉంటున్న ప్రజలు ఏళ్ల తరబడి రోడ్డు, కాలువ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూసి విసిగిపోయిన వార్డు ప్రజలు, తమ వార్డు మెంబర్ అభ్యర్థులకు ఒక బహిరంగ విన్నపం జారీ చేశారు. "మా ఓట్ల కోసం మీరు ఇచ్చే డబ్బులు, గిఫ్టులు మాకు వద్దు. దయచేసి ఎన్నో సంవత్సరాలుగా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న కాలువ, రోడ్డును బాగు చేయించండి," అని వారు స్పష్టం చేశారు. "మా యందు దయవుంచి కాలువ మరియు రోడ్డుని బాగుచేయించవలసినదిగా విన్నవిస్తున్నామని వినూత్నంగా ప్రజలు అభ్యర్థులను కోరుతున్నారు. చాకలి బజార్ సందులో దుర్వాసన వెదజల్లుతున్న మురికి కాలువలు చీకటి పడితే వెలగని వీధి దీపాలు. రోడ్డుపై ఉన్న హోటల్ కి వచ్చిన భక్తులు పక్కనే ఉన్న సందులో చిన్న పెద్ద తేడా తెలియకుండా మలమూత్ర విసర్జనలతో కంపు కొడుతుంది. దుర్వాసనతో నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారింది.

**ఇక చాలు మా ఇబ్బందులు అంటూ.... అక్కడి ప్రజలు**

స్థానిక ఎన్నికలకు సిద్ధమైన అభ్యర్థులకు. అధికారులకు వినూత్న ప్రచారంతో స్వాగతం పలుకుతున్నారు..... కావున 1వ వార్డు అభ్యర్థులకు అభ్యర్థన ఏమనగా... మాకు ఓటు వేయుటకు మీరు ఇచ్చే డబ్బులు వద్దు మరియు గిఫ్ట్స్ వద్దు." అని ఆ ప్రాంత భక్తులు, చాకలి బజారు వాస్తవ్యులు ముక్తకంఠంతో అభ్యర్థించారు. ముఖ్యంగా, శ్రీరాముని దర్శనం కోసం వచ్చే భక్తులు సైతం ఈ మార్గంలో ప్రయాణించాల్సి రావడంతో, శిథిలమైన రోడ్లు, అపరిశుభ్ర కాలువల కారణంగా తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే అభ్యర్థులు, తమ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేయాలని, కేవలం ఓట్ల కోసం ఇచ్చే తాత్కాలిక తాయిలాలను తాము తిరస్కరిస్తున్నామని చాకలి బజారు నివాసితులు బలంగా తెలియజేశారు.

1వ వార్డు అభ్యర్థుల స్పందన ఎలా ఉండబోతుంది? ఈ నిరసన స్వరం ఎన్నికల హామీలకు, వాస్తవ అభివృద్ధికి మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టం చేస్తోంది. అభ్యర్థులు ఓటర్ల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని, అభివృద్ధి పనులను హామీగా ఇస్తారా లేదా అన్నది వేచి చూడాలి.



# అంబేద్కర్ 69వ వర్ధంతి: తిమ్మంపేటలో ఘన నివాళి

**మంగపేట డిసెంబర్ 06డీడీ 9వార్త**

తిమ్మంపేట గ్రామం అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

నాయకులు మాట్లాడుతూ —

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, సామాజిక సమానత్వానికి అంకితభావంతో పనిచేసిన మహనీయుడు అని, ఆయన సిద్ధాంతాలను అనుసరించి సమాజ అభ్యున్నతి కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో కమిటీ తరపున అన్ని నాయకులు, పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# హోంగార్డుల సేవలు అమూల్యం: రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

- **63వ హోంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో విశిష్ట సేవలకు సీపీ శుభాకాంక్షలు, ఉత్తమ సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో 63వ హోంగార్డ్ రైసింగ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హోంగార్డుల సేవలను ప్రశంసించి, శాంతి భద్రతలు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో వారి అంకితభావం అమూల్యమని పేర్కొన్నారు. హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించగా, కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోంగార్డ్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో షీ టీమ్ అవగాహన సదస్సు

- **వేధింపులు ఎదురైతే వెంటనే 6303923700, అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపల్లి షీటీమ్ వారు గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్‌లోని శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై కీలక సూచనలు చేస్తూ షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య గారు మాట్లాడారు. వేధింపులు ఎదురైతే 6303923700 నంబర్‌కి సంప్రదించాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.

సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా మోసానికి గురైతే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో విస్తృత తనిఖీలు

- **ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం: ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**
- **బ్లాక్ డే నేపథ్యంలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో కీలక ప్రాంతాల్లో క్షుణ్ణమైన సోదాలు**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

బ్లాక్ డే నేపథ్యంలో గోదావరిఖని 1 టౌన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి నేతృత్వంలో పట్టణంలోని బస్టాండ్, ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో విస్తృత తనిఖీలు జరిపారు. అనుమానాస్పద వస్తువులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు భద్రత, మనోధైర్యం కల్పించడం తమ



ప్రధాన లక్ష్యమని ఇన్స్పెక్టర్ తెలిపారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, జాగిలాల బృందాలు పాల్గొన్నారు.



# దుబ్బపల్లి చెక్‌పోస్ట్ భద్రతా చర్యలపై పరిశీలన చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

- ప్రతి వాహనంపై క్షుణ్ణమైన తనిఖీలు
- అక్రమ రవాణా, నగదు, మద్యం నిలువరించేందుకు చెక్‌పోస్టుల్లో 24/7 వాహన పరిశీలనను ఆదేశించారు.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన
- గర్రెపల్లి మేజర్ గ్రామంలోని సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లు సమీక్షించారు

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

దుబ్బపల్లి చెక్‌పోస్ట్ మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. నగదు, మద్యం వంటి అక్రమ రవాణాను ఏ ధరకు అయినా అడ్డుకోవాలని ఆదేశించారు. గర్రెపల్లి గ్రామంలోని సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను కూడా సందర్శించిన సీపీ, అనుమానాస్పదులపై 24/7 పర్యవేక్షణ ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎన్నికల పోరు - అభ్యర్థుల జోరు

- సమరానికి సై అంటున్న సర్పంచ్ అభ్యర్థులు
- విజయానికై వ్యూహాలు రచిస్తున్న పార్టీ శ్రేణులు

**చర్ల, డిసెంబర్ 6 (డిడి 9 వార్త)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థుల పోరు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్రులు హోరాహోరీగా తలపడుతున్నారు. అభ్యర్థులు ఎవరికివారు వారి ప్రత్యేక శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజల హృదయాల్లో తమదైన ముద్ర వేసి విజయానికి చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి వారితో మమేకమై వారి మద్దతు కోరుతున్నారు.



స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన పిమ్మట గ్రామంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూస్తామని హామీలతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ప్రధాన సమస్యలుగా మారిన నీరు రోడ్లు పారిశుధ్యం వంటి స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. ఈ తరుణంలో సర్పంచ్ పదవికి అర్హులం మేమంటే మేమని అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపుకై తీవ్రంగా కృషి చేస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు దీటుగా ప్రచారం చేస్తూ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు సైతం పోటాపోటీగా వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఒకపక్క అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తుంటే మరోపక్క ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ తాము చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచుతున్నారు.అన్ని పార్టీల అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతూ, ప్రణాళికలు రచిస్తూ ప్రత్యక్ష ప్రచారంతో పాటు వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలలోను తమ సందేశాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల సర్పంచ్ అభ్యర్థులు ఒకరికొకరు గట్టి పోటీ ఇస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం చేసే ఈ ప్రచారంలో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. హోరాహోరీగా సాగే ఈ పోరులో విజయం ఎవరిని వరించనుందో ఓటర్లకే తెలియాలి. ముమ్మాటికి గెలుపు ఎవరిదనేది ఓటర్ల నిర్ణయం పైనే ఆధారపడి ఉంది. ఈ మేరకు ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు అభ్యర్థుల భవితవ్యం తేలేవరకు వేచి చూడాల్సిందే.



# డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- రాజ్యాంగ శిల్పికి శ్రద్ధాంజలి

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ ఎస్.సి మోర్చా జిల్లా నాయకుడు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హన్మంత్ గౌడ్ ముఖ్య అతిథులుగా



పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలు ఎల్లప్పుడూ సమాజానికి మార్గదర్శకాలు అని సంధ్యారాణి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, రాకేష్, భూమన్న, అపర్ణ, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అధికారుల నిర్లక్ష్యం

- బడి ముందే చెత్తాచెదారం
- ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే నిప్పు! పిల్లల ప్రాణాలకు ముప్పు
- కళ్ళెదుటే ప్రమాదకర పరిస్థితి:
- విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- పంచాయతీ అధికారుల వైఫల్యం
- ఎక్కడికి పోయాయి చెత్త ట్రాక్టర్లు?

**భద్రాచలం, డిసెంబర్ 6 (డిడి9 వార్త)**

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో అధికారుల నిర్లక్ష్యం స్థానిక ప్రజల, ముఖ్యంగా విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతోంది. పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీసు మరియు టెలిఫోన్ ఆఫీస్ ముందు పేరుకుపోయిన చెత్తాచెదారం, పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి, అలాగే సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అత్యంత ప్రమాదకరంగా మారింది.



**ఉత్సవాల పేరుతో పెరిగిన ఇబ్బందులు**

ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికి, వాటిని ఇష్టానుసారంగా రోడ్లపై పడేశారు. ఈ నరికిన కొమ్మలు, ఇళ్లనుండి తీసుకొచ్చిన చెత్తతో కలిసి ఈ ప్రాంతంలో చెత్త కుప్పలు కొండలా పేరుకుపోయాయి. అయితే, గ్రామ పంచాయతీ అధికారులు వీటిని తొలగించడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవడం శోచనీయం.

**పాఠశాల పక్కనే 'నిప్పు'తో ప్రమాదం**

అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ చెత్తకుప్ప పోసిన ప్రాంతానికి ఆనుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా, దాని వెనకనే చిన్న పిల్లలు చదువుకునే పాఠశాల ఉంది. రెండు కీలకమైన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు (పోస్ట్ ఆఫీస్, టెలిఫోన్ ఆఫీస్) రాకపోకలు సాగించే ఉద్యోగులు, ప్రజలు సైతం ఈ దుస్థితిని పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది.

ఈ ప్రమాదకరమైన చెత్తకు స్థానికులు నిప్పుపెట్టి కాల్చడం మరింత భయాందోళనలకు గురిచేస్తోంది. నిప్పు పెట్టడం వల్ల వెలువడే దట్టమైన పొగ కారణంగా పాఠశాల పిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం గమనించకుండా నిప్పుపెట్టడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల జవాబుదారీతనం ఏది?**

గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని, తక్షణం ఈ చెత్తను తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజారోగ్యం, భద్రత పట్ల కనీసం బాధ్యత లేదా? అసలు చెత్తను తీసుకుపోయే ట్రాక్టర్లు ఎక్కడ ఉన్నాయి?" అంటూ రోడ్డుపై నడిచే పాదచారులు, ప్రజలు పెదవి విరుస్తున్నారు.

అధికారులు తక్షణమే స్పందించి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి, ప్రజల భద్రతకు ఎటువంటి ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఆయా రామ్ గయా రామ్ ల జోరు

- సర్పంచ్ ఎన్నికల వేల రంగు మారుస్తున్న నేతలు -ముక్కున వేలు వేసుకుంటున్న జన సామాన్యం

**మహాదేవపురం డిసెంబర్ 6 ( డిడి 9 వార్త)**

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు అనేది జగద్ విదితమే... అయినప్పటికీ తమ స్వంత రాజకీయ ప్రయోజనాలకోసం రాజకీయ గుర్తింపును ఇచ్చిన గురువుల్లాంటి వారిని విడిచి పరాయి పంచన చేరడం వ్యభిచారణ్ణే తలపింపజేస్తుంది.. భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం Bhagwan ఎన్నికల వేల జరుగుతున్న పరిస్థితులను గమనిస్తున్న జనసామాన్యం ముక్కున వేలు వేసుకుంటుంది, విలువలు లేని రాజకీయాలను చూసి నిబ్బరబోతోంది, పదవీ కాంక్షతో వేసే తప్పుడు అడుగులను చూసి నవ్వుకుంటోంది. ఏది ఏమైనా గ్రామ స్వరాజ్యమే రామ రాజ్యమని ఎలుగెత్తిన మహాత్ముని కలలు సాకారం చేసే దిశలో ఆయా గ్రామాల ప్రజలు నిర్ణయాలు తీసుకుని తమ గ్రామ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది





# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

- **"స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మారుమోగిన ప్రాంగణం**
- **అందే సదానందం బృందం భజన ప్రత్యేక ఆకర్షణ**
- **బ్లాంకెట్లు, ఇరుముడి కిట్ల పంపిణీతో ఆకట్టుకున్న నిర్వాహకులు**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయ్యప్ప స్వామి 18 మెట్ల మహా పడిపూజ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ మహోత్సవానికి ఈసారి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం పొందారు. మహిళలు, గురు స్వాములు, వేదపండితులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే దంపతులు అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు, వేదపండితులు మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛరణల మధ్య 18 మెట్ల పూజను నిర్వహించగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం ఆలయ వాతావరణాన్ని తలపించింది. అయ్యప్ప మాలధారులు సమూహంగా "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలు చేస్తూ ప్రాంగణమంతా మారుమోగించారు. భజన బృందం అందే సదానందం, అమ్మరాజు, నాగండ్ల రవికుమార్ గురు స్వాముల నేతృత్వంలో చేసిన భజనలు, పాటలు భక్తుల హృదయాలను హత్తుకున్నాయి. స్వాములు హుషారుగా చప్పట్లు కొడుతూ ఆధ్యాత్మిక తళుకు వెలిగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయ్యప్ప స్వాములకు బ్లాంకెట్లు, ఇరుముడి కిట్లు పంపిణీ చేయడం జరిగింది. భక్తులకు అల్పాహారం అందేలా నిర్వాహకులు అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... "రామగుండం నియోజకవర్గాన్ని టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. అంజనాద్రి గుట్టపై పంచముఖ హనుమాన్ విగ్రహం నిర్మాణం, గోదావరి తీరాన సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను మేడారం తరహాలో అభివృద్ధి చేస్తున్నాం. ప్రతి దేవాలయానికి అవసరమైన సహాయం అందిస్తాం," అని తెలిపారు. అలాగే, "అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో వచ్చే సంవత్సరం ఇంకా ఘనంగా మహా పడిపూజ మహోత్సవం నిర్వహిస్తాం. ప్రజలు ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు. ఈ మహోత్సవంలో స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆధ్యాత్మిక కేంద్రాన్ని తలపించింది.

# వైయస్ ట్రస్ట్ సేవలు మరవకండి

- **మహదేవపురంలో సీపీఎం అభ్యర్థి కొరసా లింగరాజుకు మద్దతుగా వంశీకృష్ణ విస్తృత ప్రచారం**

**దుమ్ముగూడెం డిసెంబర్ 06 డిడి9 వార్త**

మహదేవపురం పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఎం బలపరిచిన విద్యావంతుడైన అభ్యర్థి కొరసా లింగరాజు విజయాన్ని కాంక్షిస్తూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి.ఇడి చదివిన లింగరాజును గెలిపించాలని గ్రామస్తులను కోరారు. సీపీఎం పార్టీ, వైయస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీను బాబు గారి నాయకత్వంలో జరిగిన సేవా కార్యక్రమాలను గుర్తుంచుకోవాలని వంశీకృష్ణ కోరారు. ముఖ్యంగా, గోదావరి వరదల సమయంలో ప్రభుత్వం కంటే ముందే స్పందించి, సీపీఎం ఆఫీసును పునరావాస కేంద్రంగా మార్చి ముంపు ప్రాంతాల్లో ఏకంగా 13 వేల భోజనాలు అందించిన ఘనత సీపీఎం పార్టీ, వైయస్ ట్రస్ట్ దేనని నొక్కి చెప్పారు. అలాగే, కరోనా మహమ్మారి సమయంలో సీపీఎం చేసిన సహాయ కార్యక్రమాలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. గెలుపొందిన, ఓడినా ప్రజా సంక్షేమమే సీపీఎం ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా వంశీకృష్ణ గ్రామస్థులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. వరి నాట్లు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి, వారితో కలిసి నాట్లు వేస్తూ లింగరాజుకు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. లింగరాజు గెలుపు మహదేవపురం అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ ప్రచారంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మర్మం సమ్మక్క, కాక కృష్ణ, సర్పంచ్ అభ్యర్థి కోరస లింగరాజు, వీరభద్రం, మడివి ధర్మయ్య, నాగరాజు, లోపా విజయ్, మడివి ధర్మమ్మ, భూదేవి, మడివి తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.





## అకెనపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించిన సామాజిక కర్త అడ్లూరి కర్ణాకర్, భూమయ్య



**పెద్దపల్లి జిల్లా,(డి డి 9 వార్త), డిసెంబర్ 07**

పెద్దపల్లి జిల్లాఅంతర్గాం మండలం అకెనపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం గ్రామ ప్రజలు అకెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక కార్యకర్త, అడ్లూరి కరుణాకర్, భానయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించగా ఈ కార్యక్రమనికి హాజరైన వక్తలు మాట్లాడుతూ....18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని, ఓటు హక్కు అనేది లేకుంటే బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొన్ని ఉన్నత వర్గాల ప్రజలకు బానిసలుగా ఉండే వారని,కానీ నేటి సమాజం, యువత ప్రశ్నించే తత్వాన్ని మరిచి ఓటును నోటుకు అమ్ముకుంటున్నారని, రాజ్యాంగ పరంగా కుల, మతాలకతీతంగా ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తూ, వారి హక్కులను పొందడం, అంబేద్కర్ మనకు పెట్టిన భిక్ష అని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మన ప్రతి ఒక్కరిపై ఉందని, అంబేద్కర్ తోనే మనం బానిస బతుకుల నుండి విముక్తి పొంది విద్య, వైద్య, రాజకీయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, అంబేద్కర్ మనకు ఇచ్చినటువంటి హక్కులను గుర్తు చేసుకోవడం జరుగుతుందని,అంబేద్కర్ మహనీయుని త్యాగాల గూర్చి ఎన్ని చెప్పిన మాటలు సరిపోవని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్క భారతీయుడు కొనసాగించాలని వారుతెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు మెరుగు పోచం, గంగాధరీ శ్రీనివాస్ గౌడ్, నంది సంతోష్, నంది అశోక్,సొల్లు తిరుపతి, గురూవయ్య, కొల్లూరి సత్య నారాయణ,నాగరాజు, రాజేందర్, గుడికందుల ధర్మయ్య, రఘునయ్య,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమం..

**పినపాక , డిసెంబర్ 6 (డి డి 9 వార్త )**

ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని మణుగూరు డివిజన్ డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. ఓటు హక్కు అత్యంత విలువైన ప్రజాస్వామ్య ఆయుధమని, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.పినపాక మండలంలో సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల సమయంలో జరిగే అనవసర వివాదాలు, ధన ప్రలోభాలు, మద్యం పంపిణీ వంటి అక్రమ చర్యలను ప్రజలు ధైర్యంగా నిరసించాలని, అలాంటి విషయాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

పోలీసు శాఖ పూర్తిగా నిష్పాక్షపాతంగా పని చేస్తుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరిగే అవకాశం ఉందని డీఎస్పీ తెలిపారు. ఎస్ఐతో పాటు స్థానిక ప్రజలు పాల్గొని ఎన్నికల నియమాలు, ఓటు హక్కు ప్రాముఖ్యతపై వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





# పంబాపురం పంచాయితీ హస్తమయం

- సర్పంచ్ ఎన్నికలో శ్రీనివాస్ ఏకగ్రీవం
- సీతక్క కాన్వాయ్ డ్రైవర్ గా మంచి గుర్తింపు
- ప్రజల నమ్మకమే శ్రీనివాస్ ని గెలిపించింది
- కుంజా సూర్య

**ఏటూరునాగారం క్రైం,డిసెంబర్ 6 (డిడి9 వార్త)**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పంబాపురం గ్రామ పంచాయతీ ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యేకతను సంతరించుకుంది. సాధారణంగా ప్రతి గ్రామంలో పోటీ ఉత్కంఠ కొనసాగుతుంటే, పంబాపురంలో మాత్రం పూర్తిగా భిన్నమైన దృశ్యం కనిపించింది. గ్రామ ప్రజలంతా ఒకే మాటగా నడుచుకొని "మనలో మనకు పోటీ ఎందుకు?" అన్న భావనతో ఏకగ్రీవానికి మొగ్గు చూపారు.

కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడ్డ ముక్తి శ్రీనివాస్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా తమ సర్పంచ్‌గా ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. యువకుడైన శ్రీనివాస్ పేద కుటుంబానికి చెందినప్పటికీ, కష్టపడి జీవనం సాగిస్తూ, గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మెలిగి, వారి అండదండలతో ఎదుగుతున్నాడు. ఆయనపై గ్రామం ఉంచిన విశ్వాసమే ఈ నిర్ణయానికి కారణమైంది. సీతక్క కాన్వాయ్ డ్రైవర్‌గా ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ, ప్రజలతో నిత్యం మమేకమై ఉండే శ్రీనివాస్‌ను తమ గ్రామ అభివృద్ధికి సరైన నాయకుడిగా గ్రామ ప్రజలు భావించారు. పోటీని పక్కనపెట్టి, అభ్యర్థులుగా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గ్రామ ఏకతకు నిదర్శనంగా నిలిచింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి ఒకే గొంతుతో "ముక్తి శ్రీనివాస్‌నే మా సర్పంచ్" అని నిర్ణయం తీసుకోవడం పంబాపురం గ్రామంలో ప్రజాస్వామ్యానికి కొత్త ముద్ర వేసింది.గ్రామస్థుల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఏకగ్రీవ ఎన్నిక తాడ్వాయి మండలంలోనే కాదు, ములుగు జిల్లాలో కూడా చర్చనీయాంశమై మారింది. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారంలో ముక్తి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చిన్న వయస్సులోనే గ్రామస్థులంతా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం అదృష్టం మాత్రమే కాదు నాయకత్వంపై గ్రామం ఉంచిన నమ్మకం అన్నారు పేద కుటుంబంలో జన్మించి ప్రజలతో అందరితో మమేకమై మంచిగా మెలిగి, సేవను ధ్యేయంగా పెట్టుకున్న శ్రీనివాస్ కి ఈ పదవి వరించడం ఆనంద దాయకం అన్నార అలాగే ఇతర గ్రామాలు పంబాపురంను ఆదర్శంగా తీసుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవ ఎన్నికలు జరపాలని సూచించారు.

# జోరుగా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ప్రచారం

**ఏటూర్ నాగారం క్రైం,డిసెంబర్ 6,(డిడి9 వార్త):**

ఏటూరునాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు జంట ప్రచారం గ్రామవ్యాప్తంగా వేగం అందుకుంది. ఇంటింటా తిరుగుతూ ప్రజలను, ఓటర్లను పలకరిస్తూ తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. "మమ్మల్ని గెలిపిస్తే ప్రజలకు మరింత చేరువగా ఉంటాం, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం" అంటూ ప్రచారం సాగిస్తున్నారు ప్రచారం ప్రారంభానికి ముందు ఏటూరునాగారంలోని నాగులమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం వార్డు వారీగా ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కారానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రోజుకో వార్డులో ప్రచారం సాగుతుండగా, స్థానికంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలుకుతున్న దృశ్యాలు ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా మారాయి. పేదలను ఆదుకునే స్వభావం, ఎవరైనా కష్టాల్లో ఉన్నా ఆర్థికంగా భరోసా ఇచ్చే మనసున్న నేతగా లక్ష్మణ్ బాబు ఎప్పటి నుంచో గ్రామ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు.

సర్పంచ్ అభ్యర్థి కాకుండా వార్డు సభ్యుల గెలుపు కూడా సునాయాసం అయ్యేలా ప్రచారం సాగుతుండటంపై పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్మణ్ బాబు, శ్రీలతల పర్యటనల్లో పాల్గొంటున్న జిల్లా, మండల నేతలు ప్రజల మద్దతు చూస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామంటూ ఇద్దరూ స్పష్టం చేస్తున్నారు.



# ఫైనాన్స్ మేనేజర్ మోహన్‌రావుకు ఆర్జీ1లో సన్మానం

- సంస్థ అభివృద్ధికి చేసిన సేవలకు సత్కారం

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 06 (డిడి9 వార్త):**

ఈరోజు జీఎం, ఆర్జీ1గారి చాంబర్‌లో ఎస్.ఓ.టు జి.ఎం చంద్రశేఖర్ అధ్యక్షతలో, ఫైనాన్స్ మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్) శ్రీ మోహన్‌రావు ఎస్టీపీపీ కి బదిలీ సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. అధికారులు, సిబ్బంది మోహన్‌రావు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం, ఇంటర్నల్ ఆడిట్ విభాగాన్ని సమర్థవంతంగా నడిపిన తీరు గురించి ప్రశంసలు వ్యక్తం చేశారు. సంస్థ అభివృద్ధిలో ఆయన కీలక పాత్రను గుర్తిస్తూ భవిష్యత్తు కార్యచరణలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సాయి ప్రసాద్, సంబశివ రావు, బ్రహ్మజీ రావు, వీరారెడ్డి, ఎన్. వేణు, ఎం. వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఫిరోజ్ ఖాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లపై రెవెన్యూ అధికారులపై

# చర్యలు తీసుకోవాలి: ఆదివాసి నాయకుల డిమాండ్

**దుమ్ముగూడెం డిసెంబర్ 06 ( డిడి9 వార్త )**

దుమ్ముగూడెం మండలంలో నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ల జారీని నిరసిస్తూ, ఆ సర్టిఫికెట్లను రద్దు చేయాలని ఆదివాసి నాయకులు తీవ్రంగా డిమాండ్ చేశారు. తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసిన రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు సోందె మల్లుదొర, కారం రమేష్ సంయుక్తంగా ప్రభుత్వాన్ని కోరారు.

దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, నిజమైన ఎస్టీలకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఎన్నో ఆంక్షలు పెట్టే అధికారులు, నకిలీ ఎస్టీలకు ఏ విధంగా, దేనికోసం ఆశపడి ధ్రువపత్రాలు మంజూరు చేశారని ప్రశ్నించారు.



ఈ మండలం పరిధిలో 'మీసాల' అనే ఇంటిపేరు నాయక పోడు దాటిలో గానీ, ఆదివాసి కోయ కులంలో గానీ లేదని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.

ముఖ్యంగా ఈ ఎన్నికల సందర్భంగా, గిరిజనేతర్లను పెళ్లి చేసుకున్న కొందరు నకిలీ ఎస్టీ మహిళలకు పూర్వాపరాలు పరిశీలించకుండా సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడానికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం నిజమైన ఎస్టీలకు అవమానం కలిగించే విధంగా ఉందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "సంసారాలేమో గిరిజనేతర్లతో, ఎన్నికల రిజర్వేషన్ పరంగా పోటీలోకి మాత్రం ఎస్టీలవి కావాలా? ఇదెక్కడి న్యాయం?" అని వారు ప్రశ్నించారు.

నిజమైన ఎస్టీలు సిగ్గుపడే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు.

ఉన్నతాధికారులను ఆశ్రయిస్తాం అని అన్నారు.

నకిలీ ఎస్టీ మహిళలకు ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అటువంటి నకిలీ సర్టిఫికెట్లు పొందిన మహిళల వివరాలను సేకరించి, ఉన్నతాధికారులను ఆశ్రయిస్తామని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో నాయకులు పాండు రమేష్, పెనుబల్లి చందు, కారం వినీత్, పండు చంటి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ ప్రచారం హోరాహోరి

- పొదెం వీరయ్య నేతృత్వంలో జోరుగా ఇంటింటి ప్రచారం!

**దుమ్ముగూడెం డిసెంబర్ 06 ( డిడి9 వార్త )**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, పొదెం వీరయ్య నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా, హోరాహోరిగా కొనసాగిస్తోంది. ఆయన క్రియాశీలక భాగస్వామ్యం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, ప్రజల సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ, రానున్న రోజుల్లో మరింత మెరుగైన పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పొదెం వీరయ్య లక్ష్మీనగరం, చిన్ననల్లబెల్లి, అంజుబాక, తురుబాక గ్రామ పంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అభ్యర్థుల



గుర్తులతో కూడిన బ్యాలెట్ నమూనాలను ఇంటింటా పంపిణీ చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.